విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 30 మార్చి, 2025 4 పేజీలు



జిల్లాలో 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- జాయింట్ కలెక్టర్ కార్తీక్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 64 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం 6893 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటివరకు 122 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించినట్లు జేసి తెలిపారు. రైతులందరూ కూడా దళారుల మాటలు విని తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. దళారులకు విక్రయిస్తే ధాన్యం డబ్బులు కూడా చాలా ఆలస్యంగా వస్తాయని, ప్రభుత్వానికి విక్రయిస్తే మద్దతు ధర లభించడం తో పాటు రెండు రోజుల్లోనే డబ్బులు జమవుతున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు.

మహిళలు, బాలికల చేతిలో వజ్రాయుధం 'శక్తి' యాప్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: సమాజంలోని మహిళలు బాలికల భద్రతే ధ్యేయంగా నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ పనిచేస్తుందని, మహిళలు బాలికలచేతిలో వజ్రాయుధం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కే సిహెచ్ రామారావు తెలిపారు. శనివారం నెల్లూరు సంతపేట లోని సెయింట్ జోసెఫ్ జనరల్ హాస్పిటల్ నందు నర్సింగ్ విద్యార్థినిలు హాస్పిటల్ మహిళా సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మొబైల్లో శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930 మొ. అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐలు టి.విసుబ్బారావు, సి.కృష్ణారెడ్డి, హాస్పిటల్ అడ్మిన్ సిస్టర్ లూర్దుమేరీ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏఎస్ఐ వై.శ్రీహరి, డి.సతీష్ సిబ్బందికే. ప్రసాద్, టీపీఎస్. రాంబాబు శక్తి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి ఎన్‌డిఎ కూటమి కృషి

- మంత్రులు ఆనం, పొంగూరు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్ లో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు స్వీకరించారు. ముస్లిం సోదరులకు, కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ రంజాన్ మాసంలో అనేక కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ హయాంలో, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మైనార్టీ సోదరులకు అందించడం జరిగిందని, గతప్రభుత్వ పాలన లో కొంత నిర్లక్ష్యం జరిగిందన్నారు. నేడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం తో చంద్రబాబు నాయుడు గారి హాయంలో ప్రతి జిల్లాలో మైనార్టీ సోదరులు ఈ పవిత్ర పండుగలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికి అక్కడ ఇఫ్తార్ విందులు ఘనంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్ మౌజాన్లకు గౌరవ వేతనం కూడా ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 441 మసీదులకు 3.96 కోట్లు నిధులు మంజూరు చేశామని, 882 మంది ముస్లిం పండితులకు 66.15 గౌరవ వేతనాలు అందించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మసీదులకు పెద్దపీట వేస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఇఫ్తార్ విందులకు ప్రభుత్వం ఇప్పటికే నిధులు కూడా విడుదల చేసిందన్నారు. 40 రోజుల ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరుల స్ఫూర్తి, క్రమశిక్షణ అందరికీ ఆదర్శమన్నారు. అందరూ రాష్ట్ర ప్రగతి, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పవిత్ర రంజాన్ మాసం అనురాగం, సహనంతో కూడిన పవిత్ర సమయమని, ఇది భక్తి, పరస్పర ప్రేమ, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి అన్ని విధాలుగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. 2014- 19 లోనే 400 ఏళ్ల చరిత్ర ఉన్న బారాషహీద్ దర్గాని అభివృద్ధి చేశామని, 43వ డివిజన్లో నిరుపేద ముస్లింల శుభకార్యాలు కోసం సొంత నిధులతో షాది మంజిల్ నిర్మాణం చేపట్టామని చెప్పారు. 54 వ డివిజన్లో తాను, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిసి 99 లక్షల అంచనాలతో మరో షాది మంజిల్ నిర్మిస్తున్నామన్నారు. నా గెలుపు కోసం ముస్లిం మైనార్టీలు అందించిన సహకారం మరువలేనిదన్నారు. ముస్లింల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక పథకాలు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో 5000 మంది మౌజం, ఇమామ్ లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరి సహకారంతో నెల్లూరు నగరాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతానని చెప్పారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ధనవంతులు పేదలకు ఎంతోకొంత సహాయం చేయాలని ఇస్లాం స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 విధానానికి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పడం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రంలో ముస్లింల ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారని, ఆ మేరకు ముస్లింల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, ఈడి హైఫా, సూపరింటెండెంట్ రఘు, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపిస్తే, తెలుగు ప్రజల ప్రతిభకు విశ్వవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం చెన్నూరు రోడ్డులోని మర్రి చెట్ల సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వహించిన టిడిపి 43వ ఆవిర్భావ సభలో పాల్గొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలో 43 ఏళ్లుగా పార్టీ జెండా మోసి టిడిపి కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిన సుబ్బారెడ్డి, బషీర్ లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లో అధికారంలోనికి రావడం భారతదేశ రాజకీయ చరిత్రలోనే ఒక అరుదైన ఘట్టంగా అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం సమ పాళ్లలో అమలు చేస్తూ తెలుగునాట సామాజిక విప్లవానికి తెలుగుదేశం పార్టీ నాంది పలికిందన్నారు. ఒకప్పుడు ఓటర్లుగా మాత్రమే వున్న బడుగు, బలహీన వర్గాలను లీడర్లుగా మార్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. దేశంలోనే తొలిసారిగా మహిళలకు ఆస్తిలో హక్కు పేదవాడి కడుపు నింపే రెండు రూపాయలకు కిలోబియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్ళు లాంటి ఎన్నో జనహిత కార్యక్రమాలతో దేశంలోనే సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన పార్టీ ఏదైనా వుందంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని చెప్పడానికి గర్వంగా వుందన్నారు. 1995 లో పార్టీ పగ్గాలు చేపట్టిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తిగా నేటికీ కూడా బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. పార్టీ కష్ట కాలంలో వున్నప్పుడు యువగళం పేరిట సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి తండ్రికి తగ్గ తనయుడు నిరూపించుకున్నారని లోకేష్ ని ప్రశంసించారు. ఒక్క కోవూరు నియోజకవర్గానికే దాదాపు 2 కోట్ల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేసి కార్యకర్తల ఆరోగ్య రక్షణకై పాటు పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆమె కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యకర్తలకు ఈ ఆపద వచ్చినా ఆదుకుంటానని హామీ యిచ్చారు. పార్టీ కోసంకష్టపడ్డఏకార్యకర్తకు అన్యాయం జరగదని ఆమె హామీ యిచ్చారు. గత ఎన్నికల సందర్భంగా గ్రామాలలో పర్యటిస్తున్నప్పుడు టిడిపి కార్యకర్తలు చెప్పించినా ప్రేమాభిమానాలు తనకు గుర్తున్నాయన్నారు. విలువలతో కూడిన రాజకీయం తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమని పార్టీ విజయం కోసం జెండా మోసిన కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ అర్బన్ అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, నస్రీన్ ఖాన్, కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి, టిడిపి సీనియర్ నాయకులు వింజం రామానాయుడు, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, టంగుటూరు మల్లారెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడల టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మనుబోలు: తెలుగుదేశం పార్టీ ఆవిర్భ వించి 43 ఏళ్లు ఆయన సందర్భంగా మండలం లోని పలుచోట్ల పార్టీ పతాకాలను నాయకులు శనివారం ఎగురవేశారు. మనుబోలులో నీటి సంఘం అధ్యక్షులు పచ్చిపాల రామిరెడ్డి ఆధ్వర్యంలో సాని వెంకటరమణయ్య, ముంగర రవీంద్ర రెడ్డి, దండు శేఖర్ రెడ్డి, కలికి రమేష్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, రాయపనేని కిరణ్ చల్లగిరి ప్రసాద్ లు పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే చెర్లోపల్లి లోకలికి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి సంఘం అధ్యక్షులు పొన్నూరు అశోక్, నవీన్, రామసేషయ్య, మావిళ్ళ తేజ ,నరసయ్య, వెంకటరమణయ్య, జోగి నరసింహ, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి నందమూరి తారక రామారావు చేసిన సేవలను గుర్తు చేశారు. కొమ్మలపూడి గ్రామంలో మనెమాల శ్రీనివాసులు రెడ్డి, మనెమాల భాస్కర్ రెడ్డి, మనెమాల ఆదినారాయణ రెడ్డి, ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ కందుల పెంచలయ్య, ఉడతా హరి, భక్తవత్సల రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, వెంకురెడ్డి, గుండాల రమేష్, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

మూడు కోట్లతో ముస్లింల స్మశానాలు అభివృద్ధి

విశాలాంధ్ర-ముత్తుకూరు: సర్వేపల్లి నియోజకవర్గం లోని ముస్లింల స్మశానాల ప్రహరీ గోడలకు, మసీదుల మరమ్మతులకు మూడు కోట్ల రూపాయల ప్రతిపాదనలు పంపినట్టు సర్వేపల్లి శాసనసభ్యులు సోదరుడు చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని ముస్లింల అభివృద్ధికి కృషి చేయడం జరిగింద న్నారు. అలాగే రంజాన్ పర్వదిన పురస్కరించుకొని ముస్లిం సోదరులు దేశవ్యాప్తంగా అనేక దానధర్మాలు చేయడం పరిపాటిగా మారింది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నీలం మల్లికార్జున యాదవ్, నాయ కులు మునుకూరు రవికుమార్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, అక్కయ్యగారు ఏడుకొండలు, సుంత్ర శ్రీనివాసులు యాదవ్, బులిగర్ల శ్రీనివాస యాదవ్, షఫీ ఉల్లా, మనీ, దాస రమేష్, పెడతాల రమేష్, దండు శ్రీనివాసులు, ముని రెడ్డి, ముసునూరు రామ్మోహన్ రెడ్డి, కరిముల్లా, అహ్మద్ బాషా పాల్గొన్నారు.

ఘనంగా సేవా దృక్పథుడు తాళ్లూరు రాము జన్మదిన వేడుక

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్:

సేవా దృక్పథుడు, నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరు రాము జన్మదిన సందర్భంగా శనివారం వేడుకను ఘనంగా నిర్వహించారు. తొలుత నోవా బ్లడ్ బ్యాంక్ వద్ద పలువురు అభిమానులు రక్తదానం నిర్వహించగా, స్థానిక కోటమిట్ట సమీపంలోని శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయం వద్ద ఆయన జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఆనందంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దుప్పదంతో జీవించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు విద్యతోపాటు, సేవా మార్గంలో నడవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కుమార్, కాసా శ్రీనివాసులు, మేకల కార్తీక్ (కన్నా), చిన్న తదితరులు వేడుకలలో పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ

టిడిపి 43వ ఆవిర్భావ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వలేటివారిపాలెం మండలం ఎమ్మెల్యే స్వగ్రామమైన బడేవారిపాలెం గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని తెలుగుదేశం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని, పార్టీ స్థాపించిన 9 నెలలోనే అధికారాన్ని కైవసం చేసుకున్న పార్టీ తెలుగుదేశం పార్టీ. గత 43 సంవత్సరాలు రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి దేశ, రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్రంలో తెలుగు ప్రజల గౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత ఇస్తూ వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, భారతదేశ చరిత్రలోనే ఒక గొప్ప ముఖ్యమంత్రిగా గుర్తింపు పొందారన్నారు. కోటి సభ్యత్వాల నమోదుతో చరిత్ర సృష్టించిన తమ నాయకుడు, యువగళం రధ సారధి నారా లోకేష్ తమ భవిష్యత్తు నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, సీనియర్ నాయకులు పొడపాటి నరసింహం మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు వార్డుల అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

అక్కంపేటలో చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

- బాణసంచా మేళతాళాలతో కార్యక్రమం విజయవంతం
- గజమాలతో ఎమ్మెల్యేని సత్కరించిన పూండ్ల బ్రదర్స్

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదగా చీరాల పంపిణీ చేశారు. స్టేట్ మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె అమీర్ భాష ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా పేదలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని రంజాన్ తోఫా పేరుతో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముస్లింలు పవిత్ర రంజాన్ మాసంలో మంచి పనులు చేస్తుంటారు ఇందులో భాగంగా గ్రామ మైనార్టీ నాయకులు అమీర్ భాష పేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. కఠోర దీక్షతో ముస్లిం సోదరులు ఉపవాసాలు ఉండి రంజాన్ పండుగ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. అనంతరం సుమారు 500 మంది పేదలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతులు మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి కి అడుగడుగునా జననిరాజనం పలికారు పూలవర్షం బాణాసంచా మేళ తాళాలతో గ్రామం దద్దరిల్లింది. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు పవన్, జాకీర్, మహేష్, స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, పి.రామకృష్ణయ్య కనుపూరు కాలువ కమిటీ చైర్మన్ మస్తాన్ నాయుడు, బొమ్మి సురేంద్ర రెడ్డి, వెందోటి భాస్కర్ రెడ్డి, అల్లారెడ్డి రవీందర్ రెడ్డి, వేడుచర్ల వెంకటరమణారెడ్డి, విజయ్ యాదవ్ కోదండరామ్ రెడ్డి, వేణు, శివుడు రాజా గౌడ్, సాని వెంకట రమణయ్య, నూనె లక్ష్మయ్య, బండి కట్టు రవి, మేడికొండ రామానాయుడు, దొడ్డపనేని రామానాయుడు, కాకర్ల నారాయణ, మాసంసాహెబ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బోగోలులో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బిట్రగుంట: తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా కావలి శాసన సభ్యుడు దగుమాటి వెంకటకృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు బోగోలులోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉన్న తెలుగు దేశం జెండానీ మండల పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ఆవిష్కరించాడు. మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, చిలకపాటి వెంకటేశ్వర్లు, ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి, నాటకరాణి రంగయ్య, దొడ్ల అంజయ్య, ఇండ్ల శ్రీనివాసులు, పులిసుబ్బారావు, లక్కాకుల మాధవరావు, పొట్టేళ్ల హరిబాబు, చిలక జానకి రాములు, అహ్మద్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

పందలపాడు గ్రామంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: పందలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మొదటిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ జెండాను ఎగురవేసిన తర్వాత కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి, కంజుల రంగారెడ్డి, కూనం శ్రీనివాసులురెడ్డి, కూనం శింగారెడ్డి, కంజుల కృష్ణారెడ్డి, వర్ల నరేష్, వర్ల రాజేష్ బాబు, వర్ల పేతురు, గోచిపాతల దావీదు, గోచిపాతల ప్రకాశం, కన్నెదారి బ్రహ్మానాయుడు, కన్నెదారి మాల్యాద్రి, మాలె కృష్ణారెడ్డి, కందుకూరి శ్రీనివాసులు, గౌడపేరు జాను, కంజుల బ్రహ్మారెడ్డి, కంజుల వెంకటరెడ్డి, వర్ల అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కలువాయి: వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు కలువాయి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు మండల టిడిపి నాయకులు పతాక ఆవిష్కరణ మరియు కేక్ కట్ చేశారు. మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, చల్లా రఘురామిరెడ్డి , గడ్డం కిషోర్ రెడ్డి, చల్లవి భాస్కర్ రెడ్డి, అల్లంపాటి వేణుగోపాల్ రెడ్డి, చల్లా శివారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల తిరుగుబాటు ముఖ్యం: మిరియం శ్రీనివాసులు

విశాలాంధ్ర-ఉలవపాడు: మండల పరిధిలోని కరేడులో బీపీసీఎల్‌కు భూముల కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో రైతులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతుల భూములు ను కాపాడుకోవాలని రైతుల అభిప్రాయ సేకరణ లేకుండా ఏక పక్షంగా నిర్ణయం తీసుకొని భూములు లాక్కోవడం దారుణమని ఏక కంఠం తో వ్యతిరేకించారు. కమిటీ ని ఏర్పాటు చేసుకొని తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం. 203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్థు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలని, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

బహిరంగ ప్రకటన - ఆంధ్రప్రదేశ్ రీజియన్ లో 3 బ్రాంచీలు మూసివేయు & మెర్జిచేయు బ్రాంచీలు

మేము 30-06-2025 వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మూసివేస్తున్నామని తెలియజేయుచున్నాము

మూసివేయు బ్రాంచి	మెర్జికాబోయే బ్రాంచి
కావలి బ్రాంచి: 1వ అంతస్థు, డోర్ నెం.10-15-35 & 35ఎ, షాపు నెం.318ఎ, 318బి, 314ఎ, 314బి, జిడి కాంప్లెక్స్, ఎబియం కాంపౌండ్, కావలి-524201	డోర్ నెం.16-11-886, మొదటి అంతస్థు, పదరారుపల్లి, అయ్యప్ప గుడి సెంటర్ దగ్గర, ఫ్లైవర్ బ్రిడ్జి, మాస్టర్ కాలని, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు, నెల్లూరు (జిల్లా), ఆంధ్రప్రదేశ్-524004
టెక్కలి బ్రాంచి: గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం.1-11, ఆర్టీసి డిపో బిల్డింగ్ ఎదురు, పాత యన్‌హెచ్5 రోడ్, టెక్కలి-532 201	సర్వే నెం.307/2, విశాఖ 'ఎ' కాలని, యస్‌బిఐ ఎదురు, రామలక్ష్మణ బ్రాంచి, పెద్దపాడు రోడ్, శ్రీకాకుళం, శ్రీకాకుళం (జిల్లా), ఆంధ్రప్రదేశ్-532001
దెందులూరు బ్రాంచి: 1వ అంతస్థు, కెబికె కాంప్లెక్స్, మెయిన్ రోడ్, పాత గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, దెందులూరు-534 432	డోర్ నెం.23బి-5-93/1, సవిత్రు కాంప్లెక్స్, డా॥ ప్రభావతి హాస్పిటల్ రోడ్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు (జిల్లా), ఆంధ్రప్రదేశ్-534002

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన 3 బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయటమైనది ఖాతాదారులు అందరకి తెలియజేయునది ఏమనగా అన్ని సదుపాయములు అనగా లోన్, ఇయంఐ చెల్లింపులు మొ॥ వాటి కొరకు పై తెలుపబడిన మెర్జిచేయబడిన బ్రాంచిల యందు సంప్రదించగలరు.

తేది: 31-03-2025 అధీకృత అధికారి, మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సర్పంచ్ సంతకానికే పరిమితమా?

పంచాయతీ తీర్మానాలు పట్టించుకోరా?

మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ రావిప్రసాద్ హాట్ కామెంట్స్

విశాలాంధ్ర-జలదంకి: సర్పంచ్ అంటే సంతకానికే పనికొస్తారా?, వీధిలైట్లు, మంచినీటి సరఫరా వరకే పరిమితమా?, పంచాయతీ తీర్మానాలు అమలు చేసే బాధ్యత సంబంధిత అధికారులకు లేదా?, పంచాయతీ తీర్మానాలు లేకుండానే పంచాయతీలో పనులు నిర్వహించటం ఎంతవరకు సమంజసం... అధికారులే సమాధానం చెప్పాలంటూ కేశవరం సర్పంచ్ రావిప్రసాద్ నాయుడు శనివారం జరిగిన జలదంకి మండలం సర్వసభ్య సమావేశంలో ప్రశ్నలు సంధించారు. అధికారుల తీరును ఎండగట్టారు. గత ఆరు సంవత్సరాల లో పంచాయతీలో సమస్యలు ఏమైనా ఉంటే సర్పంచ్ దృష్టికి అధికారులు, ప్రజలు తీసుకొచ్చేవారని పంచాయతీ సమావేశంలో పాలకవర్గ సభ్యులతో కలిసి నిర్ణయం తీసుకొని అభివృద్ధి పనులు చేపట్టడమే కాక సమస్యలు పరిష్కరించడం జరిగేది అన్నారు. ప్రస్తుతం వాటికి తిలోదకాలు ఇచ్చి పంచాయతీ తీర్మానాలు పక్కన పెట్టి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిమ్మసముద్రంలోని పాత సచివాలయ భవనాన్ని అంగన్వాడీ కేంద్రానికి కేటాయిస్తూ పంచాయతీ తీర్మానం చేసి, జిల్లా కలెక్టర్ కు వివరాలు అందజేస్తే, కలెక్టర్ ఆదేశించినా, అంగన్వాడీ కేంద్రం పాత భవనంలో నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ భవనాన్ని వదిలివేసి ప్రైవేటు భవనానికి అద్దె చెల్లిస్తున్నా రన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న అద్దె భవనం స్లాబ్ పెచ్చులు ఊడి పడిపోయేలా ఉందని, అనుకోని ప్రమాదం జరిగి అంగన్వాడికి వెళ్లే చిన్నారుల కు ఏదైనా ప్రమాదం వాటిల్లితే ఎవరు బాధ్యులని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. కలెక్టర్ ఆదేశాలను కూడా పట్టించుకోరా? అంటూ అధికారుల తీరును ఎండగట్టారు. చెరువు కు సంబంధించి చిల్ల చెట్లు కొట్టేందుకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారని, కనీసం పంచాయతీ సర్పంచ్, పాలకులకు విషయం తెలియకుండా ఎలా చేస్తారంటూ ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి వెంకట రమణయ్య, ఉప ఎంపీపీలు పాలవల్లి మాలకొండా రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలుగువాడి గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: తెలుగువారి కీర్తి ఖ్యాతి గుండె చప్పుడు తెలుగుదేశంపార్టీ అని మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి అన్నారు. శనివారం వలేటివారి పాలెం మండలంలోని చుండి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెరువుపల్లి మాల్యాద్రి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలుగువాడి గొప్పతనం దేశవ్యాప్తంగా చాటేందుకు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెరువుపల్లి సాంబయ్య, ముతకని వెంకట్రావు, మీనుగ మాల్యాద్రి, జల్లి మధు, చుండి మాల్యాద్రి, చుండి బ్రహ్మయ్య, గువ్వల వీరేంద్ర, చెరువుపల్లి హనుమంతురావు, ఇరుపని క్రిష్టయ్య, తిరుమలశెట్టి నరసింహారావు, చొప్పర సాంబయ్య, చొప్పర బ్రహ్మయ్య, చెరువుపల్లి అశోక్, ఇరుపని మాల్యాద్రి, ఇరుపని కళ్యాణి, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సం

విశాలాంధ్ర-రాపూరు: తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిన తెలుగు దేశం పార్టీ 43వసంతాలు పూర్తి చేసు కుంటున్న సందర్భంగా తెలుగు ప్రజ లకు, తెలుగుదేశం వెంకటగిరి నియో జవర్గం శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దందోలు వేంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యాన లైబ్రరీ ఎదురుగా పార్టీ జెండా ఎగుర వెసి కెక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దందోలు మాట్లాడుతూ మహానాయకుడు ఎన్టీఆర్ గొప్ప సంకల్పంతో ఊపిరి పోసుకొని తెలుగు వాడిగా మారిన తెలుగు దేశం పార్టీ.చంద్రబాబు సారథ్యంలో ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తిచేసుకుందన్నారు. ఈ సంబరాలలో మండల తెలుగు దేశం నాయకులు నల్లపరెడ్డి వేంకట్రమణా రెడ్డి, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గంగిశెట్టి వేంకటేశ్వర్లు, పచ్చిగళ్ళ రత్నం,ఎస్ కె అహమ్మద్ బాషా, డాక్టర్ వేణు గోపాల్, రమణమ్మ, స్వీట్ చాన్‌బాషా, జనసేన వీరమహిళ కొండాపురం కస్తూరి, సంకల పాపయ్య, ఏపూరు కృష్ణారెడ్డి, సురేంద్ర (ఆదవిరాముడు) చింతగుంటరాజా మూరం రెడ్డి మధుసూదన్ రెడ్డి, పరందామరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంబరాలలో పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-జలదంకి: జనసేన పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన జలదంకి లో ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గం పిఓసి కొట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య, మండల పార్టీ అధ్యక్షులు తోట మురళి, ఉపాధ్యక్షులు తోటింపుడి రఘు, కుందుర్తి సుబ్రహ్మణ్యం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు వహీద్,జానీ మండల పార్టీ నాయకులు మాధవరావు,కాజా మస్తాన్, హేమంత్, మోహిత్, టిడిపి యువ నేతలు వంశీ, రమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో రెపరెపలాడిన తెలుగుదేశం జెండా

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని అన్ని పంచాయతీలో హెడ్ క్వార్టర్స్ లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. వెంకటగిరి నియోజక వర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు కంబాల పల్లి పంచాయతీ కండలేరు డ్యామ్‌లో తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నువ్వుల శివరామ కృష్ణ అద్వార్యంలో జెండా ఎగురవేసి కెక్ కట్ చెసి నాయకులతో కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు. సంబరాలలో టిడిపి నాయ కులు నోటు కోటీశ్వర రెడ్డి, నీలం చంద్రారెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు నీలం బ్రహ్మానంద రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బీతెగచర్ల పంచాయతీ హెడ్‌క్వార్టర్స్‌లో పంచాయతీ టిడిపి అధ్యక్షులు సాంబశివా రెడ్డి ఆధ్వర్యాన 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కెక్ కట్‌చేసి జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో నాలి నరసిహులు, పెంచలయ్య, నాగ వెంకటేశ్వర్లు, అక్కయ్య, వేంకటరమణులు, నవీన్, వినోద్, శివయ్య, ప్రసాద్, చంద్ర, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జెమ్స్ పాఠశాలలో ముందస్తు ఉగాది మరియు రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణంలోని జెమ్స్ పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది మరియు రంజాన్ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పిల్లలందరూ వారి వారి సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు వచ్చి తెలుగు వారి సంస్కారం ఉట్టిపడే విధంగా ఉగాది పండుగను ఉగాది పచ్చడితో, తెలుగు పంచాంగ వచనాలతో శివాలయం ప్రధాన అర్చకులు రామనాదేశ్వర శర్మ మంత్రో చరణతో ఉగాది తెలుగు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా దువా నిర్వహించి మత పెద్దలు వచ్చి పండుగ విశేషాలు, పండుగ గొప్పతనం గురించి పిల్లలకు చెప్పి ఆటపాటలతో, ప్రార్థనలతో రంజాన్ పండుగ వేడుకలను ప్రిన్సిపాల్ ఆదిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెమ్స్ పాఠశాల కరెస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డి మాట్లాడుతూ మనమంతా భారతీయులం అన్న మాటకు నాంది పలుకుతూ జెమ్స్ పాఠశాల వారు కుల, మత బేధాలు లేకుండా అన్ని పండుగలు నిర్వహిస్తూ వాటి యొక్క విశేషాలను పిల్లలకు తెలియచేయడం జరుగుతుందని చెప్పి ఈ నూతన తెలుగు సంవత్సరంలో అందరికీ అన్నిరంగాల వారికి అన్ని విధాలుగా మంచి జరగాలని అందరూ బాగుండాలని తెలియజేశారు.

కప్పలదురువులో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కప్పల దురువు గ్రామంలో టిడిపి నాయ కులు గోనెల సిద్దయ్య గోనెల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి రాజకీయంగా అవకాశం కల్పించినది అన్న ఎన్టీఆర్ అని వారన్నారు. నేడు అదే బాటలో చంద్రబాబు నాయుడు కూడా బడుగు బలహీన వర్గాలకు పెద్ద పేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప్పల సుబ్రహ్మణ్యం ఉప్పల వీరయ్య ఆలపాక సీనయ్య ఆలపాక బ్రహ్మయ్య నిమ్మ పురుషోత్తం మోహన్ పెంచలయ్య ఆలపాక చంద్రబాబు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

టిడిపి జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలో టిడిపి జెండాను ఎమ్మెల్యే సోమిరెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి 43 ఏళ్ల పూర్తయ్యాయని 40 నాలుగవ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామంలో నూతనంగా జెండాను ఆవిష్కరించడం సంతోషం గా ఉందన్నారు. తాను ఎన్టీఆర్ తో పాటు చంద్రబాబు లోకేష్ తో కలిసి పని చేస్తున్నానని అన్నారు. తెలుగు గంగ కాలువ పుణ్యం ఎన్టీఆర్ దేనని గుర్తు చేశారు. ఆయన రాజకీయాల్లో సినిమా రంగంలో నెంబర్ వన్ అని వర్ణించారు. అంతకుముందు తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు పూండ్ల బ్రదర్స్ కోదండరామిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి గజమాలతో సత్కరించారు. అదేవిధంగా టిడిపి నాయకులు బాణసంచా మేళ తాళాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ రామకృష్ణయ్య, కనుపూరు కాలువ కమిటీ చైర్మన్ వద్దినేని మస్తాన్ నాయుడు, బొమ్మిరెడ్డి సురేంద్ర, అమీర్ భాష, కోదండరామిరెడ్డి, ఆంజనేయులు, వేణు, మల్లారెడ్డి రవీందర్ రెడ్డి,వెందోటి భాస్కర్ రెడ్డి, మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చేపల పెంపకంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ముత్తుకూరు: చేపల పెంపకంపై, చేపలను ఏ విధంగా ఆహారంగా తీసుకోవాలన్న అంశాలపై స్థానిక మత్స్య కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మల్లూరు గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. మసకళాశాలలో బిఎఫ్ఎస్సి చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులు 32 మంది జాతీయ సేవా పథకం, ఎన్ఎస్ఎస్ లో భాగంగా ఈనెల 23 నుండి గ్రామంలో ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. చేపలను ఏ విధంగా పెంచడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని, అలాగే సాగులో ఎలాంటి మెలికలు పాటించాలి, వాటికి వచ్చే రోగాలను ఎలా నివారించుకోవాలి, అలాగే ఏ విధంగా చేపలను తినడం వల్ల ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది అనే పలు అంశాలపై స్థానిక ప్రాథమిక పాఠశాలవిద్యార్థులతో కలిసి గ్రామంలోని వీధి వీధి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నినాదాలు కూడా చేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని కళాశాల అసోసియేట్ బాలసుబ్రమణ్యం సహకారంతో చేయడం జరిగిందని ఎన్ఎస్ఎస్ అధికారులు త్రివేణి, శ్రీవిద్య లు తెలిపారు. అలాగే గ్రామంలో తమకు స్థానిక టిడిపి మండల కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, స్థానిక నాయకులు రాంబాబులు సహకరించడం జరిగిందని వారు తెలిపారు.

పెనుశిల లక్ష్మీనరసింహస్వామివార్లను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి కె.శ్రీనివాస్ రెడ్డి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి దర్శనార్థం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జడ్జి కె.శ్రీనివాస్ రెడ్డి మరియు అడ్మినిస్ట్రేట్ ఆఫ్ కోర్ట్ జడ్జి నెల్లూరు వారు విచ్చేయగా ఆలయ మర్యాదలతో ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు, ఉప కమిషనర్, కార్యనిర్వాహణాధికారి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పూర్ణ కుంభ స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగింది.

రెండు రోజుల్లో అందుబాటులోకి తెస్తాం

ఈవోపీఆర్డి జీవి. రమేష్ బాబు

విశాలాంధ్ర-కలువాయి: శనివారం రోజు విశాలాంధ్ర జాతీయ దిన పత్రిక లో, పట్టించుకునే వారే కరువయ్యారు, అనే వార్త ప్రచురితం అవడంతో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు కలువాయి ఈవోపీఆర్డి రమేష్ బాబు మాట్లాడుతూ రెండు రోజుల్లో వాహనాలను అందుబాటులో తీసుకొస్తున్నట్లు, తడి చెత్త, పొడి చెత్త, బకెట్లు పంపిణీ చేస్తున్నట్లు చేస్తున్నట్లు తెలిపారు.

Visalaandhra EFFECT
విశాలాంధ్ర ఎఫెక్ట్

ప్రశాంతమ్మకు సైకిల్ అందజేసిన వినోద్‌రెడ్డి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా శనివారం టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి తన అనుచరులతో కలిసి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.వినోద్‌రెడ్డి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సింబల్ అయిన సైకిల్ ను ప్రశాంతమ్మకు అందజేశారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. శుభాకాంక్షలు తెలియజేసిన వినోద్‌రెడ్డికి, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, ప్రతి ఒక్కరు గొప్ప నాయకులుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. కార్యకర్తలకు ఆమె తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉడాలి సూర్యనారాయణ, చింతారెడ్డి శిరీషారెడ్డి, కుసుమ, కుక్కా ప్రభాకర్, జాన్సీ, కనకేశ్వరరావు, తిరుమల, జాఫర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది, రంజాన్ పండుగల ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో వుంచుకొని దేవాలయాలు మరియు మసీదుల వద్ద తాగునీటి సరఫరా పారిశుధ్య ఏర్పాట్లు చేపట్టాలన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇందుకూరుపేట, కోవూరు, బుచ్చి, విడవలూరు, కొడవలూరు మండలాల తహసీల్దారులు, ఎంపిడిఓలు మరియు గ్రామీణ నీటి సరఫరా అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. హిందూ ముస్లిం ప్రార్థనా మందిరాల వద్ద సామూహిక ప్రార్థనలలో పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎటువంటి అసౌకర్యం రాకుండా చూడాలని కోరారు. ప్రార్థనా మందిరాల వద్ద ఆకతాయిల పై ఓ కన్నేసి ఉంచాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు నియోజకవర్గ ప్రజలకు ముందస్తు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ కమీషనర్ డి బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు అభివృద్ధికి కలిసిరండి: మంత్రి ఆనం

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ప్రతిపక్షం, అధికార పక్షం అని కాకుండా అంతా ఏకపక్షంగా ఆత్మకూరు పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ వార్డుసభ్యులంద రూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మకూరు మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశానికి మంత్రి ఆనం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వార్డు సభ్యులుగా మీరు గెలుపొంది నాలుగేళ్లు గడిచిపోయాయని, కనీసం ఉన్న ఈ ఏడాది కాలంలోనైనా మీ వార్డుల అభివృద్ధికి, మీ పేరు నిలిచి ఉండేలా ఆత్మసంతృప్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరులో ప్రతి మూడునెలలకొసారి అభివృద్ధి పనుల జాతర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. పాత ఆత్మకూరు మున్సిపాలిటీలో చాలా ఇళ్లు రిజిస్ట్రేషన్ కాలేదని, జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

30.36 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం:

సుమారు రూ. 30.36 కోట్ల అంచనాతో తయారుచేసిన ఆత్మకూరు మున్సిపల్ బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ప్రారంభ నిల్వ రూ.8.30 కోట్లు, పన్నుల వసూలు రూ.3.43 కోట్లు, ఇతర ఆదాయం : 7.33 కోట్లు, వినోదపు పన్ను రూ.50వేలు, సర్చార్జి స్టాంపు డ్యూటీ రూ.1.80 కోట్లు, గవర్నమెంటు గ్రాంట్స్ రూ.12.30కోట్లు మొత్తం రూ.33.17 కోట్లు అంచనాతో బడ్జెట్‌ను తయారుచేశారు. ఇందులో సుమారుగా ఖర్చులు 30.36 కోట్లు కాగా నిల్వ రూ.2.80 కోట్లుగా చూపించారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, ఆర్డీవో పావని, వైస్ ఛైర్మన్ సర్దార్, శ్రావణ్‌కుమార్, ఎక్స్ అఫిషియో సభ్యులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పలుచోట్ల తెలుగుదేశం పార్టీ జెండాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలో పలుచోట్ల తెలుగుదేశం పార్టీ 43. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం పార్టీ జెండాలను తెదేపా అభిమానులు కార్యకర్తలు నాయకుల కోలాహలం మధ్య ఆవిష్కరించారు. తొలుత ఆయన తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెదేపా జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9. నెలల్లోనే తెదేపాని స్థాపించి, అధికారాన్ని కైవసం చేసుకుని, ఆంధ్రుల ఆత్మాభిమాన నినాదంతో రాజకీ యాలలో పెను సంచలనాన్ని సృష్టించిన డాక్టర్ ఎన్టీఆర్ చిరస్మరణీయుడన్నారు. అనంతరం ఎన్టీఆర్ కూడలి వద్ద భారీ కేకును కట్ చేసి, ఆయన తెదేపా అభిమానులకు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, సోమినేని రవీంద్ర, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధు, పిడికిటి రఘు, రఫీ, సుల్తాన్, సిహెచ్ కొండయ్య, పులి నాగరాజు, తానికొండ శ్రీనివాసరావు, మూస.. తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ఆహార పదార్థాలు వాడే వారిపై చర్యలు చేపట్టండి: జెసి కార్తీక్

విశాలాంధ్ర-నెల్లూరు కలెక్టరేట్: కల్తీ మరియు నకిలీ ఆహార పదార్థాల విక్రయదారులు, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, కె కార్తిక్ ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫుడ్ సేఫ్టీ మరియు స్టాండర్డ్స్ అథారిటీ వారి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 అనుసరించి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నందు వివిధ రకాలైన నాణ్యత లేని ఆహార పదార్థాలను అమ్ముతున్న వ్యాపారులు, తయారీదారులు మరియు హోటల్స్ వారిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వివిధ రకాలైన వ్యాపార స్థలపై నమోదు చేయబడిన వివిధ కేసులను విచారించుట జరిగినది. ఆ విచారణలో సంబంధిత వ్యాపారులకు మొత్తం ఒక లక్షా 45 వేల రూపాయలు జరిమానా విధించుట జరిగినది. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నందు ప్రతి ఒక్క ఆహార పదార్థాలు అమ్మువారు, తయారీదారులు, సరఫరా చేయువారు హోటల్స్ నందు విక్రయించు వారు అందరూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారము నిర్వహించుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వివిద హోటల్ లో నిషేధిత రంగులను కలిపి మాంసాహార మరియు శాకాహార పదార్థాలను తయారుచేసి ప్రజలకు విక్రయించిన కేసులలో మొత్తం 15 హోటళ్లపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతున్నదని ఈ సందర్భముగా తెలియచేసినారు. ఈ వేసవి కాలంలో గోలి సోడా తయారీ యూనిట్లు, వాటర్ ప్లాంట్స్, పాల సేకరణ కేంద్రాలు, హోటళ్లపై విస్తృతముగా తనిఖీలు నిర్వహించవలసినదిగా ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రణతి ఫ్లోరా , నీరజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవినీతి కార్యదర్శిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న అబ్దుల్ జహీర్ అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడుతూ, ప్రభుత్వానికి చెల్లించ వలసిన ప్రజాధనాన్ని సొంత అవసరాలకు వాడుకుంటూ ప్రజలవద్ద నుండి వసూలు చేసే లంచాలను, తనక్రింద పనిచేసే సిబ్బంది ఖాతాకు జమచేయించి తిరిగి తన ఖాతాకు మళ్ళించుకుంటున్నాడని, ఇలాంటి అవినీతి కార్యదర్శిపై తక్షణ చర్యలు తీసుకోవాలని బోగోలు పంచాయతీ కార్యవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. మండల వైకాపా కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గత సంవత్సరం జూలై నుండి నేటి వరకు పంచాయతీ జమా ఖర్చులకు సంబంధించి సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినపుడు, అందుకు కార్యదర్శి ఇచ్చిన లిఖితపూర్వక నకళ్ళను సమావేశంలో చూపించారు. కేవలం 6 నెలలలోనే అతను ఖర్చుచేసినట్లు చూపించిన లక్షల వివరాలపట్ల విస్మయం వ్యక్తం చేశారు. పై విషయాలను సోమవారం కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకుని వెళ్లనున్నామని వారు తెలిపారు. పై విషయాలపై జహీర్‌ను వివరణకోరగా వారి ఆరోపణలన్నీ అవాస్త వాలని, ప్రభుత్వ ఉద్యోగులకు రాజకీయ రంగుపులిమి ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు.

వాహన పార్కింగ్ రుసుములు క్రమబద్ధీకరణ

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: రాష్ట్రంలోని మల్టీప్లెక్స్ లు, షాపింగ్ మాల్స్ లో వాహన పార్కింగ్ రుసుములను ప్రభుత్వం క్రమబద్ధీకరించిందని, నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలులోకి తేనున్నామని కమిషనర్ సూర్య తేజ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం మల్టీప్లెక్సులు, షాపింగ్ మాల్స్ లో మొదటి 30 నిమిషాల వరకు వాహన పార్కింగ్ రుసుములు పూర్తిగా ఉచితమని పేర్కొన్నారు. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్సులు, మాల్స్‌లో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవని వెల్లడించారు. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయొచ్చని స్పష్టం చేసారు. గంటకుపైగా పార్కింగ్ చేసిన వాహన చోదకులు సినిమా టికెట్ గానీ లేదా ఏదైనా వస్తువు కొనుగోలు చేసినట్లు బిల్లులు చూపినట్లయితే ఉచితమని, ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయవచ్చని పేర్కొన్నారు.

పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-కావలి: ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి టిడిపి జెండాని ఎగరవేసి స్వర్గీయ నందమూరి తారక రామారావుకి ఘన నివాళులర్పించారు. కార్యాలయం వద్ద టిడిపి నేతలు, కార్యకర్తల సందడితో పండగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. టీడీపీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.. కావలి నియోజకవర్గంలో పార్టీకి మద్దతుగా నిలుస్తున్న నాయకులకు, ప్రజలకు, అభిమానులకు నా ధన్యవాదాలు.. టీడీపీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది.. ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారు.. అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తి..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ ఆశీస్సులతో కావలి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాను నేను ఆత్మ విశ్వాసంతో ముందుకు నడిచాను.. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీనే.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.